బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

• ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

త్రిపురారం, మే 9: పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం రాత్రి నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు సమావేశంలో వారు. అక్కడక్కడ చిన్నచితక నాయకుల వెళ్లినంత మాత్రాన పార్టీకి జరిగే నష్టమేమి లేదని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజలకు వెన్నుదన్నుగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్‌తోనే ప్రజా సమస్యలు పరిష్కారించబడుతాయని అన్నారు. శుక్రవారం మం డల కేంద్రంలో నిర్వహించే రోడ్ షోను విజయవంతం చేయాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ట్రైకార్‌మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్, కామెర్ల జానయ్య, మట్ట వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

తిరుమలగిరి(సాగర్), మే 9 : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన బయ్యా రవీందర్ తల్లి చిలకమ్మ ఇటీవల మృతిచెందారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బుధవారం రాత్రి గ్రామంలో రవీందర్ కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, బీవీ.రమణరాజు, మొగులయ్య, లక్ష్మయ్య, గడ్డం సజ్జన్ ఉన్నారు.

రూప్లాతండాలో కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఇస్లావత్ రామచందర్‌నాయక్

కాంగ్రెస్ మాయమాటలను నమ్మొద్దు

• ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్
• పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం

త్రిపురారం, మే 9 : కాంగ్రెస్ చెప్పే మాయమాటలను నమ్మవద్దని, మోసపూరిత హామీలు ఇచ్చిన గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ద్వారా సమాధానం చెప్పాలని అన్నారు. మండలంలోని బెజ్జికల్, మర్రిగూడెం, అల్వాలపాడు, సత్యంపాడు, మాటూరు, బడాయిగడ్డ, డొంకతండా, అప్పలమ్మగూడెం, బొర్రాయిపాలెం, రాజేందర్‌నగర్ గ్రామాల్లో గురువారం గ్రామాల ముఖ్య నాయకుల సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని చెప్పి గద్దెనెక్కి అనంతరం అన్ని మర్చిపోయారన్నారు. అనంతరం ప్రజలంతా బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి కృష్ణారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

మండంలోని రూప్లాతండాలో పది కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరిని ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్ గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు, అనుముల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు చందు నాయక్, పీఏసీఎస్ చైర్మన్ జయరాంనాయక్, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, గుండెబోయిన కోటేశ్‌యాదవ్, శ్యాం సుందర్‌రెడ్డి, కొణకంచి సత్యనారాయణ, కలకొండ వెంకటేశ్వర్లు, మడుపు వెంకటేశ్వర్లు, సుశీల్ నాయక్, హనుమంతునాయక్, మచ్చ వెంకట్‌రెడ్డి, దాశీరాంనాయక్, రాయనబోయిన వెంకన్న, వింజం రాంరెడ్డి పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి

•ఎస్పీ చందనా దీప్తి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ చందనా దీప్తి

నీలగిరి, మే 9: పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేయాలని ఎస్పీ చందనా దీప్తి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కేంద్రం బలగాల అధికారులు, జిల్లా పోలీసు అధికారులతో ఎన్నికల నిర్వహణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 13న పోలింగ్ సందర్భంగా పోలీసు అధికారులు ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలన్నారు. సిబ్బంది అప్రమత్తతోపాటు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా ఘటనలు జరిగితే పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల ఎవ్వరినీ రానివ్వద్దని సూచించారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలోని మొబైల్ రూట్‌లో ఏదైనా సంఘటన జరిగితే క్షణాల్లో రూట్ మొబైల్ టీమ్ అక్కడికి వెళ్లి సమస్యను పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఐఆర్ బీఎన్ కమాండెంట్ ప్రేమ్ తుండిక్, అడిషనల్ ఎస్పీలు రాములునాయక్, రమేశ్, డీఎస్పీలు రమేశ్, శివరాంరెడ్డి, డీఎస్పీలు గిరిబాబు, రాజశేఖర్ రాజు, లక్ష్మీ నారాయణ, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో బర్రె మృతి

• విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం

నకిరేకల్, మే 9 : మండలంలోని నోముల గ్రామానికి చెందిన పోగుల పద్మ బర్రె గురువారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. గ్రామ శివారులో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభానికి ఉన్న విద్యుత్ తీగలు తెగి వేలాడుతున్నాయి. పద్మకు చెందిన బర్రె గడ్డిమేస్తూ సదరు విద్యుత్ స్తంభానికి తగలడంతో విద్యుదాఘాతానికి గురైంది. అక్కడే ఉన్న పద్మ గట్టిగా అరవడంతో ఆమె కొడుకు పోగుల శంకర్ వచ్చి దాని తోకను పట్టుకొని లాగేందుకు యత్నించాడు. దాంతో అతడికి కూడా విద్యుత్‌షాక్ తగిలి దూరంగా పడిపోయాడు. బర్రె మృతి చెందడంతో తాము జీవనాధారం కోల్పోయామని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధి తురాలు కోరింది. నాలుగు రోజుల క్రితం వచ్చిన ఈదురు గాలులకు తీగలు తెగి వేలా డుతున్నాయని, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ట్రాన్స్‌కో ఏఈ సాయి గణేశ్‌ను వివరణ కోరగా బుధవారం సాయంత్రం వైర్లు తెగిపడిన విషయం తన దృష్టికి వచ్చిందని, త్వరలోనే ఇనుప స్తంభాలను తొలగించి సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేస్తామన్నారు.

మాదిగలు ఏకమై కాంగ్రెస్‌ను ఓడించాలి : ఎమ్మార్పీఎస్

హాలియా, మే 9: రాష్ట్రంలో మాదిగల వెనుకబాటుతనానికి కాంగ్రెస్ పార్టీనే కారణమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మారపాక సురేందర్ అన్నారు. మండలకేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలు ఉండగా దామాషా పద్ధతిలో మాదిగలకు రెండు పార్లమెంట్ స్థానాలు ఇవ్వాల్సి ఉండగా కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎంపీ స్థానం నుంచి కూడ మాదిగకు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగల పట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ గురించి పార్లమెంట్‌లో మాట్లాడడానికి ఒక్క మాదిగ బిడ్డకు అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించకపోవడం బాధకరం అన్నారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుపై ఓటేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆయన వెంట ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నారు.

పోతునూర్‌లో పిచ్చి కుక్క స్వైర విహారం.. తొమ్మిది మందికి గాయాలు

పెద్దవూర, మే 9 : మండలంలోని పోతునూర్ గ్రామంలో బుధవారం రాత్రి పిచ్చ కుక్క స్వైరవిహారం చేసింది. గ్రామంలోని తొమ్మిది మందిపై దాడి చేయడంతో వారికి గాయాలయ్యాయి. బాధితులను చికిత్స నిమిత్తం నల్లగొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుక్కల బెడద నుంచి రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బైక్‌ను ఢీ కొట్టిన కారు.. వ్యక్తికి తీవ్ర గాయాలు

హాలియా, మే 9 : కారు బైక్‌ను కొట్టడంతో వ్యక్తికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం రాత్రి హాలియాలో జరిగింది. ఎస్ఐ సతీశ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హాలియా నుంచి నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న కారు స్థానిక మహేంద్ర షో రూమ్ వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీ కొనడంతో జాన్‌డీర్ షో రూమ్‌లో మెకానిక్‌గా పనిచేస్తున్న మదారిగూడెం గ్రామానికి చెందిన శివ శంకర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి.

మిర్యాలగూడ : ఇంటింటికీ ప్రచారం చేస్తున్న తిప్పన విజయసింహారెడ్డి

కొండమల్లేపల్లి : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మిర్యాలగూడ : బంగారుగడ్డ 30వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ కుర్ర చైతన్య

కంచర్ల కృష్ణారెడ్డిదే గెలుపు

ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి

మిర్యాలగూడలో ఇంటింటికీ ప్రచారం

మిర్యాలగూడ, మే 9: పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ఆగ్రోస్ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో హామీలన్నింటిని అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు.కార్యక్రమంలో అన్నభీమోజు నాగార్జునచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్ధార్థ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే

మిర్యాలగూడ బంగారుగడ్డ 30వ వార్డులో కౌన్సిలర్ కుర్ర చైతన్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో లింగంపల్లి చిరంజీవి, కంచరకుంట్ల దయాకర్‌రెడ్డి, నూనె రవి, లలిత, మణి, కృష్ణ, శివుడు, హరి, విజయ్, మల్లి, శివ పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ మనుగడ సాధ్యం

దామరచర్ల : తెలంగాణ అభివృద్ధి, మనుగడ కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని రైతుబంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు వీరకోటిరెడ్డి అన్నారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపుకోసం గురువారం మండల కేంద్రంలోని ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లగౌడ్, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, వీరబాబు, కొండరపు నాగేశ్వర్‌రావు, కానసాని సోమయ్య, బాల గుర్వయ్య పాల్గొన్నారు.

• కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేస్తే కలిగే ఇబ్బందులు తప్పవని ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కేసాని లింగారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులసీరాంనాయక్, వరికుప్పల పాండు, ముశిని శేఖర్‌యాదవ్, రమావత్ జవహర్‌లాల్, రమావత్ కోటేశ్ పాల్గొన్నారు.

• నల్లగొండ రూరల్ : కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు గురువారం మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలకు వివరించారు. బుద్ధారం గ్రామంలో మాజీ జడ్పీటీసీ తుమ్మల రాధాలింగస్వామి ఆధ్వర్యంలో ఇంటింటికీ బ్యాలెట్ నమూనాను చూపుతూ ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ సర్పంచులు నారబోయిన నర్సింహ, గుండెబోయిన శ్రీలతాజంగయ్య, సురిగి మణెమ్మారమేశ్, కోట్ల రమాదేవీజయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

• నకిరేకల్ : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ శ్రేణులు గురువారం చందపట్ల, మంగళపల్లి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సందినేని వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. కార్యక్రమాలలో పార్టీ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీ వెంకన్న, బీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిల్వేరు ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ గోనె నరసింహారావు, నాయకులు వనం చందర్‌రావు, మాచర్ల సుధాకర్, చింతమల్ల శ్రీను, సుదర్శన్, తండు సత్తయ్య, జిల్లా సంపత్ పాల్గొన్నారు.

• దేవరకొండరూరల్ : కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మునికుంట్ల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొండభీమనపల్లి, ఎర్రబిచ్చతండా, బొల్లిగుట్టతండా, దౌరాజ్‌తండాల్లో స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కడారి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్, పి.చందు, వెంకటేశ్ పాల్గొన్నారు.

• చందంపేట : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోరుతూ దేవరకొండలోని 9,10 వార్డుల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బీల్యానాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. గాజుల ఆంజనేయులు, జాఫర్ పాల్గొన్నారు.

చందంపేటమండలంలోని పోలేపల్లి, కాట్రావత్‌తండా, గన్నెర్లపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, లోక్యానాయక్, శంకర్‌నాయక్, వెంకట్‌రెడ్డి, అందుగుల సైదులు, దామోదర్‌రెడ్డి, సత్యనారాయణ, బాలవర్ధిరాజు, శివ, భాస్కర్, విష్ణుమూర్తి, రామస్వామి పాల్గొన్నారు.

నేరేడుగొమ్ము :మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ముక్కమల బాలయ్య, ఆరెకంటి రాములు, వెంకటయ్య, శ్రీనయ్య, ముత్యాలమ్మ పాల్గొన్నారు.

• నల్లగొండ సిటీ : కనగల్ మండలం పర్వతగిరి, చిన్నమాదారం గ్రామాల్లో బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజమ్మ రామచంద్రు, మాజీ చైర్మన్ యాదగిరి, చింతసైదులు, లక్ష్మణ్, చెన్నగోని సైదులు, బొమ్మగాని శంకర్, శ్రీశైలం, యాదగిరి ఉన్నారు.

• గుర్రంపోడ్ : మండలంలోని శాకాజీపురం,గుర్రంపోడ్ గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఆయన వెంట కుప్ప పృథ్వీరాజ్ గౌడ్, కునూరు సైదిరెడ్డి, వేముల యాదయ్య ఉన్నారు.

• మాడ్గులపల్లి : కంచర్ల కృష్ణారెడ్డికి మ ద్దతుగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వెన్న శ్రవణ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

• హాలియా : హాలియా రెండో వార్డులో మున్సిపల్ కోప్షన్ సభ్యుడు చాపల సైదులు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు వడ్డె సతీశ్‌రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : బుద్ధారంలో ఓటు అభ్యర్థిస్తున్న మాజీ జడ్పీటీసీ తుమ్మల రాధాలింగస్వామి

నకిరేకల్ : చందుపట్ల ఉపాధి కూలీకి తట్ట ఎత్తి ఓటు అడుగుతున్న సందినేని వెంకటేశ్వరరావు

దామరచర్లలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరకొండ రూరల్ : కొండభీమనపల్లిలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న మునికుంట్ల వెంకట్‌రెడ్డి

కనగల్ మండలం పర్వతగిరిలో..

నేడు చింతపల్లి, దేవరకొండలో బీఆర్ఎస్ రోడ్‌షో

• హాజరు కానున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

చందంపేట(దేవరకొండ), మే 9 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి చింతపల్లి, దేవరకొండల్లో శుక్రవారం నిర్వహించనున్న రోడ్ షోను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. దేవరకొండ పట్టణంలో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ చింతపల్లి, దేవరకొండ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు నేతలు మాత్రమే పార్టీ మారారని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారన్నారు. సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, చింతపల్లి సుభాశ్, రాష్ట్ర నాయకులు కడారి అంజయ్యయాదవ్, కేతావత్ బీల్యానాయక్, గాజుల ఆంజనేయులు, నాయకులు టీవీఎన్.రెడ్డి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, నాగవరం నరేందర్‌రావు, ప్రభాకర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, మహేశ్, రేణుగౌడ్, గోపాల్, దస్రూనాయక్, లక్ష్మణ్‌నాయక్, వెంకటయ్య పాల్గొన్నారు.

నేడు బసవేశ్వరుడి జయంతి

నల్లగొండ రూరల్, మే 9 : జిల్లా కేంద్రంలోని సావర్కర్ నగర్‌లో గల బసవేశ్వర భవన ంలో బసవేశ్వర 891వ జయంతిని శుక్రవారం బసవేశ్వర భవన నిర్మాణ కమిటీ, వీరశైవ లింగాయత్, లింగ బలిజ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పొగాకు నాగరాజు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలోఆయన మాట్లాడారు. ఉదయం 9.15 గంటలకు పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

చేనేత కార్మికుల పొట్టకొడుతున్న కాంగ్రెస్

• జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం

గట్టుప్పల్: సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ కర్నాటి వెంకటేశ్

గట్టుప్పల్, మే 9 : బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నల కోసం అమలు చేసిన పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ఆరోపించారు. గ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పద్మశాలీల పొట్టకొట్టిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఇప్పుడు ఎందుకు అమలు చేయట్లలేదని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన క్యామ మల్లేశ్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీపీ అవ్వారి గీతాశ్రీనివాస్, ఎంపీటీసీ చెరుపల్లి భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, శంకర్‌రెడ్డి, పున్న కిశోర్, చిలుకూరి అంజయ్య, కర్నాటి అబ్బయ్య, కర్నాటి వెంకటేశం, తిరందాసు ఆనంద్, నారని జగన్, పెద్దగొని శ్రీనివాస్, శంకరప్ప, అందె రాము, గజవెల్లిలక్ష్మయ్య పాల్గొన్నారు.

అంగోతుతండాలో వ్యక్తి దారుణ హత్య

జగ్రు నాయక్(ఫైల్)

కొండమల్లేపల్లి, మే 9 : ఇంటి ముందు నిద్రిస్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలితో తలపై కొట్టి దారుణంగా హత్య చేశారు. ఘటన మండలంలోని అంగోతుతండాలో జరిగింది. సీఐ ధనుంజయ్యగౌడ్, ఎస్ఐ రాంమ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం..తండాకు చెందిన అంగోతు జగ్రునాయక్(50) వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. తన ఇంటిముందు మంచంపై నిద్రిస్తుండగా బుధవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలితో జగ్రు తలపై బలంగా కొట్టగా జగ్రు తల పగిలి మెదడు బయటికి వచ్చి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని 108 వాహనంలో దేవరకొండలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి భార్య అంగోతు బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతుడికి ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. ముగ్గురు కూతుర్లు వివాహాలు జరిగాయి.

నాంపల్లి : క్యామ మల్లేశ్‌కు మద్దతుగా తుంగపాడ్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మర్రిగూడ : ఖుదాభక్షపల్లిలో ఓటును అభ్యర్థిస్తున్న మాజీ ఎంపీపీ రాజుగౌడ్

నార్కట్‌పల్లి : చెర్వుగట్టులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిట్యాల మండలకేంద్రంలో ..

క్యామ మల్లేశ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

• బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం



కట్టంగూర్ : దుగినవెల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాంపల్లి, మే 9: బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామమల్లేశ్‌కు మద్దతుగా మండలంలోని తుంగపాడ్, నేరళ్లపల్లి, మహ్మదాపురం, సుంకిశాల, చల్లవానికుంట, నాంపల్లి, కేతేపల్లి, దామెర, ఫకీర్‌పురం,వడ్డపల్లి, చిట్టంపాడ్, లింగోటం, రాందాస్‌తండాలో బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ డైరెక్టర్ కడారి శ్రీశైలం యయాదవ్ గుమ్మడపు నర్సింహరావు, నక్క చంద్రశేఖర్, మేకల దేవేందర్, ఆంజనేయులు, బాషిపాక రాములు, కవితాయాదయ్య, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

• మర్రిగూడ : భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజారిటీతో గెలిపించి బీఆర్ఎస్‌కు కేంద్రంపై కొట్లాడే బలాన్నివ్వాలని రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీపీ అనంత రాజుగౌడ్ కోరారు. మండలంలోని ఖుదాభక్షపల్లిలో గురువారం గడప గడపకూ తిరుగుతూ కారు గుర్తుపై ఓటేయాలని గ్రామస్తులను అభ్యర్థించారు. కొండూరు,రాజపేటతండా గ్రామాల్లో నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంభం మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ మారగోని వెంకటయ్య, గ్రామశాఖ అధ్యక్షులు మాదగోని రాజు గౌడ్, జంపాల జయప్రసాద్, వల్లపు సైదులు యాదవ్, నాయకులు గండు యాదయ్య, పల్లె మహేందర్, దూసరి లక్ష్మయ్య, మైలారపు రాజు, రమావత్ నరేశ్, చెరుపల్లి ఈశ్వర్, గోపీనాయక్, కేశగోని రామచంద్రం,ఈద కృష్ణ, పచ్చిపాల రాజు పాల్గొన్నారు.

• నార్కట్‌పల్లి : మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

• కట్టంగూర్ : బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం గురువారం మండలంలోని ముత్యాలమ్మగూడెం, చెర్వుఅన్నారం, అయిటిపాముల, కట్టంగూర్, కల్మెర, పరడ, ఈదులూరు, నారెగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు, నాయకులు గుండగోని రాములు, చౌగోని నాగరాజు, అంతటి శ్రీను, జనార్దన్, పెద్ది బాలనర్సయ్య, పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, నర్సింహ , నగేశ్, లింగస్వామి పాల్గొన్నారు.

• శాలిగౌరారం : క్యామ మల్లేశ్‌కు మద్దతుగా మండలంలోని ఆకారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, ఎంపీటీసీ వలిశెట్టి చంద్రకళాదశరథ, నాయకులు కట్టా వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య పాల్గొన్నారు.

• చిట్యాల : క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని చిట్యాలలోని 9వ వార్డులో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బీఆర్ఎస్ చిట్యాల అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, కోనేటి యల్లయ్య, ఆగు అశోక్, అప్సర్, గౌస్, ఆవుల ఆనంద్ పాల్గొన్నారు. పిట్టంపల్లిలో ఎంపీపీ కొలను సునీతావెంకటేశ్, ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ ఈసం బాబు, సామిడి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

• కేతేపల్లి : ఇనుపాముల గ్రామంలో జడ్పీటీసీ బొప్పని స్వర్ణలతాసురేశ్ ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మీసాల రాగ్ని, మాజీ ఉపసర్పంచ్ గోపాల్‌గౌడ్, జి.సత్యనారాయణగౌడ్, బాలకృష్ణ, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదారకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **20-మే-2024**న మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	నకిరేకల్ TG	xxxxxxxxxxxx5722	కట్ల అపర్ణ	124161	16-జనవరి-24	30	28.6
2	నకిరేకల్ TG	xxxxxxxxxxx0746	వేముల గోపి	57069	26-జూన్-23	12.1	12.05
3	మిర్యాలగూడ	xxxxxxxxxxxx9854	వడిత్యా సలీమా	116044	28-ఫిబ్రవరి-24	35.1	32
4	నల్గొండ	xxxxxxxxxxxx9986	పాక స్వామి	118236	01-ఫిబ్రవరి-24	29.7	27.62
5	కోదాడ NAO TG	xxxxxxxxxxx7310	బడుగుల వెంకటేష్	334399	28-ఫిబ్రవరి-24	91	80.27
6	సూర్యాపేట్	xxxxxxxxxxxx5405	యెల్లబోయిన సైదులు	120378	28-ఫిబ్రవరి-24	29	27.5

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30** గం. మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను. **అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**